



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 2, జూన్, 2025




# నేడు కూసుమంచి, ఖమ్మం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు

ఖమ్మం సూర్య బ్యూరో : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2) పురస్కరించుకుని సోమవారం ఉదయం 9గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో, ఉదయం 10గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ వేడుకలను నిర్వహించనున్నాం.

వివరాలు 2లో..






2లో

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి


**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల వారీగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



మధిర, సూర్య మేజర్ న్యూస్ : భూభారతి చట్టం 2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ నెల 3వ తారీకు నుండి 18వ తారీకు వరకు మధిర మండల పరిధిలో అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ రాళ్ళబండి రాంబాబు ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూమి రికార్డుల ఎందు ఏమైనా తప్పులు ఉన్న లేదా అర్హత ఉండి రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా మరి ఏ ఇతర భూ సమస్యలు ఉన్న ఈ సదస్సులో రైతులు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు జూన్ 3 నుండి 18వ తారీకు వరకు జరిగే రైతు సదస్సుల వినియోగించుకోవాలని కోరారు.

2లో



## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- మధిర మండలంలో జూన్ 3 నుండి 18 తారీకు భూ భారతి రెవెన్యూ సదస్సులు
- మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు

## తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వనమా కుటుంబం

**జైలు జీవితం గడిపిన వనమా రాఘవేంద్రరావు**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబం కీలకపాత్ర పోషించింది.

3వ పేజీలో...



# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఉదయం 9.45 నిమిషములకు గంటలకు ప్రగతి మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభబింభించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు చేసిన, చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించబడతాయి అని తెలిపారు. అన్ని శాఖలు ఆ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు ఐదు నియోజకవర్గాలలో తెలంగాణ సాంప్రదయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి



జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతీ మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు.ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

జాలిముడి మల్లారం ( జూన్3వ తేదీ ) సిరిపురం ఎడవల్లి రొంపి మల్ల( జూన్4వ తేదీ ) వంగవీడు,మొనగాల( జూన్5వ తేదీ )ఆత్కూరు మాటూరు( జూన్6వ తేదీ )నాగర్వాడు సుద్దినేనిగూడెం( జూన్9వ తేదీ )నక్కలగరువు గిడుగుపాడు( జూన్10వ తేదీ )మధిర ఇల్లందులపాడు( జూన్11వ తేదీ )తొర్లపాడు తొంద గోపారం( జూన్12వ తేదీ ) అంబర్పేట నిదానపురం ( జూన్13వ తేదీ )రాయపట్నం ఇల్లూరు( జూన్16వ తేదీ )చిలుకూరు ఖమ్మంపాడు ( జూన్17వ తేదీ )మడుపల్లి దెందుకూరు ( జూన్18వ తేదీ )ఆయా గ్రామాల్లో సదస్సులు ఉంటాయని వెల్లడించారు. రైతులు తమ భూసమస్యలను రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. భూభారతి నూతన చట్టం ద్వారా ఫిర్యాదు తరువాత గ్రామాల్లో విచారణ చేపట్టిన అనంతరం భూసమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# నేడు కూసుమంచి, ఖమ్మం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కావున ఈ వేడుకలకు పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాలేరు నియోజవకర్గ ఆత్మ, మార్కెట్, సీడీసీ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా తుంబూరు దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ కోరారు.

# ఇల్లందు ఏరియా మే నెల 87% బొగ్గు ఉత్పత్తి – జీఎం కృష్ణయ్య



**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లెందు ఏరియా మే నెల బొగ్గు ఉత్పత్తి 87 శాతం ఉత్పత్తి జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య తెలిపారు. ఆదివారం నాడు స్థానిక జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మే నెల ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను కృష్ణయ్య వెల్లడించారు. మే 2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.71 మొత్తం 87 ఉత్పత్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే 1.57 రైల్వే మార్గం ద్వారా 0.42 లక్షల టన్నులు బొగ్గు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్ సి హెచ్ పి ద్వారా 0.54, ఇల్లందు ఏరియాలో మొత్తం 2.54 లక్షల టన్నుల బొగ్గు బట్వాడ చేయడం జరిగిందని జిఎం తెలిపారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 6.20 లక్షల టన్నులకు గాను 5.27 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 87%లో ఉన్నామని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులకు, సూపర్వైజర్లకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం

**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. ఉండం బ్రహ్మం (అడిషనల్ మేనేజర్) కె..ఓ.సి(ఏరియా ఉత్తమఅధికారి) వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సెంట్రల్ ఫంక్షన్లో సన్మానము చేయబడును.అదేవిధంగా షైక్ అలియాజ్గర్ హెడ్ ఓవర్ మ్యాన్ – జెకె5.ఓసి.(ఉత్తమఉద్యోగి) ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందచేస్తారు.





# తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

## యూనియన్ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)** మండలలపరిధిలోని రావు హరిబాబు పామాయిల్ తోటలో, ఈ. కిరణ్ బాబు (చిన్ని )గౌరవ అధ్యక్షులు, సమక్షంలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ దమ్మపేట, మందలపల్లి నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ లేకుండా ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. గత యూనియన్ సభ్యుల లోనుండి చేర్పులు చేయడం జరిగింది నూతన అధ్యక్షులుగా, ఎస్కే మస్తాన్, ఉపాధ్యక్షులుగా ఆర్ లోకేష్, కార్యదర్శులుగా ఆర్ నవీన్, వై మణికంఠ, కోశాధికారిగా ఎన్ పాండు, సలహాదారిగా,ఎస్కే రహీం, కే శ్రీనివాసచార్యులను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, కార్యవర్గం పలు సమస్యల మీద చర్చించుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎస్కే మస్తాన్, కార్యదర్శి మణికంఠ, మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేతివృత్తులు పనిచేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సమస్యలు పరిష్కారం అవడం లేదన్నారు.తాము ఎన్నోసార్లు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి తమ సమస్యలు విన్నవించుకున్నామన్నారు. తమ కంటూ ఒక షెల్టర్ లేదని, యూనియన్ మీటింగ్ జరిగించాలంటే, చెట్ల కింద పుట్ల కింద జరిపించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అలాగే ఈ యూనియన్ సభ్యులలో చాలామంది ప్లాట్ఫారం మీద వాళ్ళ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారికి ప్రభుత్వం నుండి ఎక్కడైనా వారికి షెల్టర్స్ కల్పించి యూనియన్ ఆఫీసుకు స్థలం ఇప్పించి సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ యూనియన్ లో పలు రకాలు చేతివృత్తుల వారు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జారె






**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో గ్రామపెద్దల సహకారంతో మందలపల్లి యూత్ ఆధ్వర్యంలో (ఎంపీఎల్ సీజన్–8)మందలపల్లి ప్రీమియర్ లీగ్ –8 రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు జారి ఆదినారాయణ బహుమతులను అందజేశారు .మొదటి నాలుగు స్థానాలలో విజేతలుగా నిలిచిన మొదటి స్థానం మందలపల్లి కమిటీ టీమ్, రెండో స్థానంలో అశ్వారావుపేట టీమ్, మూడో స్థానంలో మందలపల్లి బీ టీమ్, నాలుగో స్థానంలో నిలిచిన రాచూరుపల్లి టీములు బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని,అలా కాకుండా సాంస్కృతిక పోటీల్లో,క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి భవన్ లో రైసింగ్ స్టార్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి సూపర్ డాన్స్ సీజన్ -2 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి,వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు.డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులు ఎలాంటి బెరుకు లేకుండా అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు.కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 2వ సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్స్ కనకం ప్రవీణ్ కుమార్, సందెబోయిన సంపత్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. న్యాయనిర్ణేతలుగా రచ్చ మధు,కడారి వెంకట్, భద్రాచలం శ్యామ్‌లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్ అధినేత రామక్రిష్ణ,జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,కొప్పుల యశ్వంత్,మాజీ కౌన్సిలర్ రుక్మేందర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న హలో మాల- చలో కొత్తగూడెం

### కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం.వివేక్ వెంకటస్వామి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 8వ తేదీన కొత్తగూడెంలోని బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్ లో హలో మాల- చలో కొత్తగూడెం కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆదివారం మాలల మహా జాతర పేరిట నిర్వహించేటువంటి మాలల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని హైదరాబాదులోని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యమత్యంతో ఏకతాటిపై నడవాలని, ఆత్మీయ సమ్మేళనాల వలన బంధాలు బలపడతాయయన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మాల కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చెన్నయ్య, బూర్గుల.వెంకటేశ్వర్లు , పూల. రవీందర్, కళ్యాణ్, దేవా, శ్యామ్, శ్రీకాంత్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెంలో చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని వేడుకలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 9గంటలకు జాతీయ పతాకం ఆవిష్కరణ వేడుకలను నిర్వహించనున్నారు. కావున ఈ వేడుకలకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా క్యాంపు కార్యాలయ సిబ్బంది కోరారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ను ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన న కార్యనిర్వహణాధికారి ఆదేశముల మేరకు ఏర్పాటు చేయనైనది.ఈ ఏర్పాట్లను పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

### నేడు టెండర్ సీల్డ్ కం బహిరంగ వేలం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో సోమవారం ఉదయం 11 గంటల నుండి దేవాలయమునకు చెందిన 2 ఏసి ఫంక్షన్ హాల్స్.ఈ టెండర్ సీల్డ్ కం బహిరంగ వేలం నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గలవారు డిపాజిట్ సొమ్ము రూ 5 లక్షలుడిడి. తీయాలన్నారు. ఫంక్షన్ హాల్ కాలపరిమితి 3 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.ఆసక్తి కలవారు. కార్యనిర్వహణాధికారి కార్యాలయమును సంప్రదించాలన్నారు.



# మల్కం వెంకటేశ్వర్లు కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

### వెంకటేశ్వర్లుతో గత స్మృతులను గుర్తు చేసుకున్న చిన్ననాటి స్నేహితులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని అనంతారం గ్రామంలో గత వారం గుండెపోటుతో మరణించిన మల్కం వెంకటేశ్వర్లు కుటుంబానికి వెంకటేశ్వర్లు చిన్ననాటి మిత్రులు నగదును ఇచ్చి ఆర్థిక చేయూతనందించారు. ఆదివారం వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమాన్ని వారి కటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ వెంకటేశ్వర్లు బాల్య మిత్రులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మిత్రులు వెంకటేశ్వర్లు తో గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వర్లు భార్య పవిత్ర కు రూ 5వేలు, పెద్ద కూమార్తె నాగప్రసన్న కు రూ 30 వేలు,చిన్న కూమార్తె నాగపంచమి కి రూ 30 వేల చెక్కు లను, 25 కేజీల బియ్యాన్ని అందచేసారు.అనంతరం గుండెపుడి గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న చిలుకూరి పాపారావు ను మిత్రులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మంగముడి నాగేశ్వరరావు, కట్రం స్వామి, శిరంశెట్టి రామారావు, వేల్పుల గోపాలకృష్ణ, కిషోర్, కృష్ణార్జునరావు, సతీష్, మద్దెబోయిన చిన్న వెంకటేశ్వర్లు, నారా శ్రీను, కొండెం జోగారావు, అనుమళ్ళ శ్రీను, వెచ్చా రమేష్, గుమ్మడిదల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వనమా కుటుంబం



జైలు జీవితం గడిపిన వనమా రాఘవేంద్రరావు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబం కీలకపాత్ర పోషించింది. ఈ నేపథ్యంలోని వనమా తనయుడు వనమా రాఘవేంద్రరావు ఆమరణ నిరాహార దీక్ష చేసి జైలు జీవితాన్ని గడిపారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో రాఘవేంద్రరావు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ కూడాను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఈ దీక్షను కొనసాగించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో అప్పటికే కొనసాగుతున్నప్పటికీ రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకుల పిలుపుమేరకు నిరాహార దీక్ష కొనసాగించారు . ఈ దీక్షను పాల్వంచ కేంద్రంగా జరగడంతో 1969 ఉద్యమంలో పాల్గొన్న ఆనాటి ఉద్యమకారులు రాఘవేంద్రరావు దీక్షకు మద్దతు తెలిపారు.



అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్య మాన్ని అణచి వేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసులు రాఘవేంద్రావను అదుపులోకి తీసుకొని భద్రాచలం సబ్ జైలుకు తరలించారు. కేసు కూడా నమోదు చేయడం జరిగింది.



# మద్యం సిండికేట్ వ్యవస్థకు సహకరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

**ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**

**మద్యం దందా పై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయాలి**

**వాలాల్ సేన టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్**



**టేకులపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–** మండలం కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉద్దేశించి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు. మండలం లో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇలా మండలంలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 1/70 యాక్టు, పీసా చట్టాలు ఆములలో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో కుటుంబాలలో ఘర్షణలకు పాల్పడుతున్నారు. సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరపున ఇల్లందు ఎక్సైజ్ శాఖ సిఐ గారికి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది. ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇది దేనికి నిదర్శనం అనేది ఎక్సైజ్ శాఖ తెలపాలని అన్నారు. బాధ్యత గల అధికారి పదవిలో ఉన్నవారు ప్రజల కోసం పనిచేయకుండా మామూళ్లకు జోకుతున్న వారికి వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మద్యం సిండికేట్ దందాపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని తిరిగి సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగేష్,నాగరాజు ,బోడ శేఖర్ నాయక్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓణి అలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని బేతాలపాడు గ్రామానికి చెందిన చలమల్ల నరసింహారావు ధనలక్ష్మి దంపతుల కుమార్తె ఓణి అలంకరణ వేడుకను స్థానిక యల్లంకి గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సోసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరై చిన్నారి గాయత్రి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల వైస్ ప్రెసిడెంట్ లచ్చు నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ఆర్కె నాయుడు, కిసాన్ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, మెంతుల కృష్ణ, లేగల మల్లికార్జున్, ఆదినారాయణ, పుప్పాల నరసింహారావు, చలమల నరసింహరావు, ఉసికల శ్రీను, పాలెపు సర్వేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం 9–00గంటలకు జాతీయ జెండావిష్కరణ, తెలంగాణ ఫార్మేషన్ డే ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ జండాను ఎగురవేస్తారన్నారు. జిల్లా, నియోజకవర్గ సిపిఐ, మిత్రపక్షాల నాయకులు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# కొత్తగూడెం ఏరియా జికేఓసిలో వన మహోత్సవం







**పాల్గొన్న సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ బలరాం**

**ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలి**

**సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలి**

**85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు**

**సి అండ్ ఎండీ బలరాం**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం ఏరియా లో జికేఓసిలోని డంప్ యార్డ్ పై వనమహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని, బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలను నాటాలని, అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం సాలెం రాజు మాట్లాడుతూ వనమహోత్సవం లో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని, దానిలో భాగంగా ఓసిలో 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. చైర్మన్ నూతనంగా ప్రారంభించిన జల సిందువు– నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారని, అందులో భాగంగా ఆ నిర్మాణ పనులు అన్ని పూర్తయ్యాయని జిఎం తెలియజేశారు. జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఆన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్గిన్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసిఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జీవి కోటి రెడ్డి,ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేఓసి అధికారులు, ఇతర నాయకులు, సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం, సత్తుపల్లిలో జాబ్ మేళా నిర్వహించాలి

**సి.ఎన్.ఎండి కి మెమోరాండం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం జీ.కే. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పౌండ్ 3 ఏరియాలో కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. ఎన్ బలరాం నాయక్, వారితోపాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ప్రాజెక్ట్ ప్లానింగ్, డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్తగూడెం,సత్తుపల్లి ఏరియాలలో మెగా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. ఎన్ బలరాం నాయక్‌కు మెమోరాండం అందజేయారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య ఎండి సత్తార్ పాషా, సంగారావు, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, విప్లవ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ నాగేశ్వరరావు, భరత్, నాయకులు వసంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, రవీందర్, రాజేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఉమర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# తాగూర్ వారి క్రాంతి జూనియర్ కళా శాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా లోని తాగూర్ స్కూల్ లో 2003 నుంచి 2005 వరకు క్రాంతి జూనియర్ కళాశాల లో హెచ్ ఈ సి మరియు సిఇసి చదివి 20 సంవత్సరాల అయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దాదాపు 70 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఈ సమ్మేళనం లో పాల్గొని ఆనాటి మధుర స్మృతులను నెమరివేసుకోవడం జరిగింది.ఆ కాలంలో విలువలతో కూడిన విద్యను తమ గురువులు తమకి అందించడం వలనే నేడు విలువైన జీవితాలను కొనసాగిస్తున్నాం అని పూర్వ విద్యార్థుల తెలియచేశారు. గురువులు కూడా ఇలాంటి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని 20 సంవత్సరాల తర్వాత ఇలా కలవడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవి కుమార్ ,చైర్మన్ వాసిరెడ్డి సునీత ,సంక్రాంతి భాస్కరరావు



,మహమ్మద్ రఫీ ,బోడపట్ల రవి ,మోహన్ రావు ,పారుపల్లి చంద్రశేఖర్ ,లింగమూర్తి ,వినోద్ ,నాగలక్ష్మి ,చింతనిప్పు కృష్ణారావు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేషన్ రోడ్‌లో మున్సిపల్ కాంప్లెక్స్ తొలగింపు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ కాంప్లెక్స్ భవనాన్ని మున్సిపల్ అధికారులు ఆదివారం తొలగించారు

# ఖమ్మం టూ టౌన్ బీజేపీలో ప్రబారిల నియామకం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం బీజేపీ టూ టౌన్ పరిధిలోని మొత్తం డివిజన్లకు ప్రబారిలను ఖమ్మం బీజేపీ టూ టౌన్ అధ్యక్షులు, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ ఆదివారం నియమించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచనల మేరకు ప్రబారీలను నియమించినట్లు, వెంకట నారాయణయాదవ్ తెలిపారు. ఒక ప్రభారీకి ఒక డివిజన్ చొప్పున 15 డివిజన్లకూ 15 మందిని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క బీజేపీ నాయకుడు, ప్రతి ఒక్క కార్యకర్త, పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి వంచన లేకుండా కృషి చేసే విధంగా ప్రబారీలు పనిచేయాలని వారి డివిజన్ లకు వచ్చే ప్రభారీ లను గౌరవప్ర దంగా రిసీవ్ చేసుకోవాలని, ఖమ్మం టూ టౌన్ పరిధిలో బిజెపి అభ్య ర్థిలు గెలుపే లక్ష్యంగా డివిజన్ లో బిజెపి ప్రతి ఇంటికీ గడపగడపకు ప్రతి బూతులో విస్తరించే విధంగా పనిచేయాలని సూచించారు. నియమి ంచిన కమిటీని ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రబారి, మందడపు సుబ్బారావు, జిల్లా ప్రభారీ కోకన్వీనర్, జ్వాలా నరసింహారావు గౌడ్ లకు నియమించిన పత్రాలను అందజేశారు.

# జూన్ 2న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకలు నిర్వహణ....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వేడుకల నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4.00 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే /ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆయా నియోజక వర్గంలో సాయంత్రం 4.00గంటలకు నిర్వహించే వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముడివంట నూనెలు దిగుమతి సుంకం 10శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

**-దేశీయ వంట నూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**వైరాసూర్యామేజర్ న్యూస్ః**

కేంద్ర ప్రభుత్వం ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, దేశీయ వంట నూనెలు పంట సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 27.5 శాతం, రిఫైనరీ ఆయిల్ పై అని రకాల సుంకాలు కలిపి 37.5 శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ముడి వంట నూనెల పై బేసిక్ దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు చేయడం వల్ల పామాయిల్ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఇటీవల రెండు వేల రూపాయలు ధర తగ్గింది అని మరో రెండు మూడు వేల రూపాయలు కోత పడే అవకాశం ఉందని అన్నారు, దేశీయ అవసరాలకు అనుగుణంగా పామాయిల్ తోపాటు, సన్ ఫ్లవర్, సోయాబీన్, గ్రౌండ్ నాట్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పై ఎగుమతి, దిగుమతి సుంకం ప్రభావం చూపుతోంది అని తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ధర పడిపోకుండా అని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు, పామాయిల్ టన్ను మద్దతు ధర ఇరవై వేల రూపాయలు తక్కువ కాకుండా ప్రభుత్వం నిర్ణయం చేయాలి అని అన్నారు. సమావేశంలో తెలంగాణ పామాయిల్ సాగు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, నామా శ్రీనివాసరావు, వడ్లమూడి మధు,యనమద్ది రామకృష్ణ,, తోట నాగేశ్వరరావు, మాడపాటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూన్- 2న ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజావాణి రద్దు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** సోమవారం రోజున (జూన్-2) రాష్ట్ర అవత రణ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహి ంచడం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర అవత రణ దినోత్సవ వేడుకలను ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో, సాయంత్రం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్ల దృష్ట్యా జూన్ 2న సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## షెడ్లు ఉపయోగంలోకి తేవాలి తుమ్మల

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

నాలుగో డివిజన్లో మూడు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంటున్న వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ షెడ్లను ఆదివారం పరిశీలించి హెూల్ సేల్ ఫ్రూట్స్ మార్కెట్ కి అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ కి చెప్పిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



## గ్రామ విధుల్లో వీధిలైట్లు లేక ఇక్కట్లు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో వీధిలైట్లు లేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. గంగాదేవిపాడు గ్రామంలో వీధి లైట్లు లేకపోవడంతో గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెనుబల్లి మండలంలో రాత్రి పూట వీధి లైట్లు వెలగక అందకారంలో వుంటు న్నామని ఇబ్బందులకు స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో దాదాపు అన్ని వీధులు వీధిలైట్లు లేక అంధకారంలో ఉన్నాయని స్థానిక గ్రామస్తులు వీధిలైట్లు సదుపాయం లేక రోజు అంధకారంలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**డాక్యుమెంట్స్ కాగితాలు పోయినవి**

నీలం.వెంకటేశ్వర్లు S/O నీలం. రామయ్య బనిగండ్లపాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గంపలగూడెం లో గల మా నాన్నగారి యొక్క ఫ్లాట్ వివరాలు ల్యాండ్ సర్వే నెంబర్. 167/18/28/7/87. విస్తీర్ణం496 చ.గజాలు 22/05/2025 న మా నివాసమైన బనిగండ్లపాడు నుండి ఎర్రుపాలెం తాశీల్దార్ కార్యాలయానికి బైక్ పై వెళ్తున్నప్పుడు మా ఫ్లాట్ డాక్యుమెంట్స్ జారిపోయాయి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబర్ ను సంప్రదించండి. సెల్ నెంబర్ 9908705969

## రాష్ట్ర వ్యాప్త కమిటీలతో పరుగులు పెడుతున్న ఆర్ పి వి సంస్థ..

### -ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటిలు అదరహో...
### -గల్లి నుంచి డిల్లీ వరకు శాంతియుత ఉద్యమాలు.., -వేగంగా విస్తరిస్తున్న ఆర్పివి సంస్థ..
### -సమీప మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లో పాగా వేసిన ఆర్పివి..
### -ముస్లిం హక్కుల పోరాటం కోసం సయ్యద్ సాదిక్ అలీతో మేము సైతం...
### -డోర్నకల్ నియోజక వర్గ ఇంఛార్జి గా జహంగీర్ నియామకం..
### -మరిపెడ బంగ్లా ఆర్ పి వి నూతన కార్యవర్గంను అభినందించిన సయ్యద్ సాదిక్ అలి..







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, వక్ఫ్ భూముల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక వడివడిగా అడుగులు ముందుకు వేస్తూ వస్తుంది.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక అంతర్భాగమైన ముస్లిం మైనార్టీల ఐక్యవేదికతో ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పాలేరు నియోజకవర్గం కమిటీల నియామకం జరగగా, ఖమ్మం నగరంతో పాటు ఇతర నియోజకవర్గాలలో కమిటీల ఏర్పాటు శరవేగంగా జరుగుతుంది. ఇందులో భాగంగానే సమీప జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో నూతన కమిటీనీ నియమించి ఆ కమిటీకి డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా జహంగీర్ ను రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి నియమించారు.. అనంతరం సయ్యద్ సాదిక్ మాట్లా డుతూ.. ముస్లిం మైనార్టీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ ముందుకు సాగుతుందని అన్నారు.. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన హక్కులను హరిస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం ప్రతి ముస్లిం మైనార్టీ యువత నడుంబించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ద్వారా తమ హక్కులను సాధించుకునేందుకు శాంతియుత, గాంధేయ మార్గంలో తమ సంస్థ పయనిస్తుందని పేర్కొన్నారు.. 33 జిల్లాలలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి ముస్లిం మైనార్టీల హక్కులను సాధించుకునేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శాంతియుతంగా జరిగే కార్యక్రమాల కార్యచరణకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ నూతన కమిటీలు అన్ని నియోజకవర్గాలకు ఆదర్శప్రాయమని ఆయన అన్నారు.. నూతన కమిటీ అధ్యక్ష కార్యద ర్శులుగా అప్సర్, మహమ్మద్ బషీర్ ఖాన్, గౌరవ సలహాదారులు సయ ్యద్ సర్వర్, మహమ్మద్ ఫయాజ్ ఖాన్, ఉపాధ్యక్షులు పఠాన్, మక్బూల్ ఖాన్, సహాయ కార్యదర్శి షేక్ యాకుబ్ పాషా, కోశాధికారి షేక్ మున్నీ, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ అక్బర్ , షాబుద్దీన్, జాకీర్ హుస్సేన్ శ%శీ%షుద్దీన్, అహ్మద్, హుస్సేన్, అక్బర్, పెంటు సాహెబ్, ఖాజా, యాకుబ్ పాషా లను నియమించారు. అనంతరం నూతన కమిటీ బాధ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు..

## గంజాయి డ్రగ్స్ మద్యం చెడువసనాల వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటుంది

### -ఆన్లైన్ బెట్టింగ్ కు యువత దూరంగా ఉండాలి, -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

**తల్లాడ -సూర్యమేజర్ న్యూస్ః-**

గంజాయి డ్రగ్స్, చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆరోపించారు.డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య యాత్ర మూడో రోజు కుర్నవల్లి, కేశవాపురం, తల్లాడ, అన్నారుగూడెం, నరసింహారావు పేట లో యాత్ర జరిగింది యాత్రకి ఆయా గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు తల్లాడ లో మదర్ తెరిసా విగ్రహానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ షేక్ బషీరుద్దీన్ పూల మాలలు వేశారు అన్నారుగూడెంలో దొడ్డ కృష్ణయ్య సుపానికి దండేసి నివాళులర్పించారు నరసరావుపేటలో డివైఎఫ్ఐ జెండా ను జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆవిష్కరించారు అనంతరం యాత్ర సాగిన గ్రామాలలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాలు వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటుందని ఆరోపించారు గ్రామాలలో యువత మొత్తం గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాల ఆన్‌లైన్ బెట్టింగ్ భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బంగారు లాంటి యువత భవిష్యత్తు మొత్తం సక్రమమైన దారిలో నడవకుండా పాలకులు పట్టించుకోకుండా ఎటు దిక్కు సూచన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు ఉద్యోగం లేక ఉపాధి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తక్షణమే ప్రభుత్వాలు స్పందించి యువత సమస్యలు పరిష్కరించాలని తెలిపారు ఈ యాత్రకి సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు అయినాల రామలింగేశ్వర రావు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా






నాయకులు గాయం తిరుపతిరావు, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు మోహన్ రావు కళ్యాణ కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య చల్ల నాగేశ్వరరావు యాత్ర బృందంలో పాల్గొన్నవారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ,శీలం వీరబాబు జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు మధు, గుమ్మ ముత్తారావు, గడ్డం విజయ్, యాత్ర బృందం సభ్యులు యర్రా సాయికుమార్ రావులపాటి నాగరాజ్, సైదులు, ధీరజ్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - మాజీ ఎంపీ

## -అమరులు, ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం -మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిథ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్‌టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -తొలి మలి ఉద్యమ నాయకుడు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు ..జడల వెంకటేశ్వర్లు

## -నేడ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్1) మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీల వ్యాప్తంగా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు తొలి మలిదశ ఉద్యమకారుడు సింగరేణి గ్రామ నివాసి జడల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానికంగా ఆయన నివాహంలో మాట్లాడుతూ.. 14 ఏండ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో జాతీయ జెండాతో పాటు పార్టీ పతాకాన్ని ఎగురవేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలన్నారు.పార్టీ నాయకులు,శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని తెలిపారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు,సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర సర్కార్‌కు దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి ప్రజలకు ఎన్నో పథకాలను అమలు చేసిన మన నేత మాజీ ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావు. పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో నేటి నుండి రాజీవ్ యువ వికాసం

**హైదరాబాద్:సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్ లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు.పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారం భించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించ నుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్? యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

# విశ్వనాధపల్లిలో వడ్డే తులిశమ్మకు వర్ధంతి..నివాళులర్పించిన నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్1)వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులిశమ్మ ప్రధమ వర్ధంతి ఆదివారం విశ్వనాధపల్లిలో ఘనంగా నిర్వహించారు. తులిశమ్మ చిత్రపటానికి మాజీ జెడ్పిటిసిలు బాణోత్ దేవ్లా నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ,సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తాతా వెంకటేశ్వర్లు, సీపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు వల్లభినేని మురళి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే తులిశమ్మ సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ముత్యాల వెంకటప్ప రావు, ఖమ్మం హాస్టల్ అసోసియేషన్ నాయకులు నల్లమోతు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,చెరుకుమల్లి నిర్మల, వడ్డే పద్మావతి, నున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కురువెళ్ల కృష్ణ

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మధిర మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా ఈ రోజున ఏకగ్రీవంగా కురువెళ్ల కృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా ఎన్నో రకాలుగా కళ్యాణమండపంను తీర్చిదిద్ది, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ, పాత బకాయిలను తీరుస్తూ, కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేసిన కురు వెళ్ళ కృష్ణకు పలువురు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడిగా కురువెళ్ళ కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన కళ్యాణ మండపం అభివృద్ధి చెందుతుందని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. అలాగే పలు ఆర్యవైశ్యులు, మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘాలు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, పలు సంఘాల ఆర్యవైశ్యులు అధ్యక్షులు అయిన కురు వెళ్ళ కృష్ణ కి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మండల ఆర్యవైశ్యులు ప్రముఖులు అతిరథ మహారధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు పలువురు ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

# నేడు,రేపు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

## -3న “పొంగులేటి” తో కలిసి భూభారతి సర్వే పనుల ను ప్రారంభించనున్న “భట్టి”

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమ మంగళవారాల్లో మధిర నియోజకవర్గం లో పర్యటించనున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. అనంతరం చింతకాని మండలం కు చేరుకొని రూ 25 కోట్ల అంచనా తో చింతకాని నుండి కొనిజర్ల వరకు రహదారి విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం భూమి పూజ చేయనున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు మధిర మండలం మార్టూరు గ్రామంలో నూతనంగా రూ.26.07 కోట్ల అంచనా తో నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ సబ్స్టేషన్కు భూమి పూజ చేయనున్నారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. 3న మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామానికి చేరుకొని అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభిస్తారు. అనంతరం ములుగుమాడు నుండి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడి నుండి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం వర్గాలు వివరాలు వెల్లడించారు.

# సామ్రాజ్యవాద దేశాల విత్తనాలనువ్యతిరేకిద్దాంమన దేశ మేలైన విత్తనాలనే ఉత్పత్తి చేద్దాం

వైరా సూర్యమేజర్ న్యూస్:-

భారత మాగానిలో సామ్రాజ్యవాద దేశాలవిత్తనాల్ని నిషేధించాలికల్తీ విత్తనాల్ని తయారు చేస్తున్న కంపెనీలను నిషేదించాలి ఆ కంపెనీలపైన పీడీ యాక్ట్ కేసులు పెట్టాలి. వాళ్ల గుమస్తాల మీద కాదుతయారీ కంపెనీలపైన కేసులు పెట్టాలిఅప్పుడే భారతదేశంలో ఉన్న రైతాంగానికిన్యాయం జరిగింది......నైరుతి రుతుపవనాలు ముందుగానే ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ముందుగానే ప్రారంభమైంది. సీజన్లో సరిపడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖఅధికారులుసూచనలతో వానాకాలం పంటలు వేస్తారని, రోహిణిలో వేసిన పంటలకు క్రిమి కీటకాల దాడులకు తక్కువ నష్టం జరుగుతుందని, ఈసారి వ్యవసాయ సీజన్ ముందుగానే వస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరువులు, విత్తనాలు స్వయంగా రైతులకి అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. సన్న, చిన్న కారు రైతులతో పాటు కౌలు రైతులు, ఎకరంకు 25 వేలు నుంచి 45 వేల వరికి కౌలుకు పోటీలు పడి తీసుకుంటున్నారు. ముఖ్యంగా సన్న వడ్లకి మద్దతు ధర, పైగా బోనసు 500 రూపాయలు ప్రభుత్వం ప్రకటించింది. ఈ వ్యవసాయ సీజన్లో సుమారు 65 వేల ఎకరాలు వరి పండిస్తున్నారు, పత్తి సుమారు 50 వేల ఎకరాలు చేస్తున్నారు. మొక్కజొన్న ప్రధానమైన పంటగా ముందుకు వచ్చింది ఈ మూడు పంటలకి మద్దతు ధర నామమాత్రంగా ప్రకటించింది ప్రభుత్వం. రైతుల వద్ద ధాన్యం కొనేటప్పుడు అనేక కొర్రీలు పెడుతున్నది. ధర ఉంటం వల్ల రైతులు రాష్ట్రంలో ఈ మూడుపంటల పైన కేంద్రకరిస్తున్నారు. మిగతా సాగులో ముఖ్యంగా మిర్చి పంట మన రాష్ట్రంలో విపరీతంగా పండింది. ఎకరంకు లక్ష యాభై వేలు వరికి పెట్టుబడి అవుతుంది. శ్రమ ఎక్కువగా ఉంటుంది. తెగుళ్లు, వైరస్, కల్తీ విత్తనాలు వల్ల, ఎర్ర నల్లి విపరీతమైన రోగాలు వల్ల రైతులు గత మూడు సంవత్సరాలుగా మిర్చి రైతులు దివాలా తీసి అప్పుల పాలయ్యారు. తర్వాత మొక్కజొన్న పంట లక్షల ఎకరాలు వేశారు దిగుబడి బాగా వచ్చింది. చాకిరి బాగా ఉంటుంది, పెట్టుబడి కొద్దిగా తక్కువ ఉంటుంది. ఈ సంవత్సరం అన్ని రకాల మొక్కజొన్న కంపెనీ వాళ్ళు, వాళ్ళ ఏజెంట్లు, రైతులకు కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండి ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఎర్ర జొన్న, రాగులు, సద్దలు, కొర్రలు, మినుము, పెసలు, పసుపు.కందులు, నువ్వులు, చెరుకు, సోయాబీన్ ఏ స్థాయి కలిగిన భూమిలో ఏ పంట వేయాలో రైతులకు అవగాహన లేదని ఒక విధంగా ప్రణాళిక లేని ఉత్పత్తి కొనసాగుతుంది. ఇందుకు కారణం ప్రభుత్వాలే...! గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2021- 2022 వ్యవసాయ ప్రణాళిక ను ముద్రించటం రద్దు చేసింది. నాటి ముఖ్యమంత్రి మాటే వేదంగా వ్యవసాయ శాఖ, పంటల విధానాన్ని రూపొందించింది. అందుకనే గత ప్రభుత్వం లాగానే. ఈ ప్రభుత్వం కూడా అవే విధానాల్ని పాటిస్తున్నది. రాష్ట్రంలో 1. కోటి 65 లక్షల వ్యవసాయ సాగు విస్తీర్ణంలో 40 లక్షల ఎకరాలు వివిధ కారణాల వల్ల కొంత బీడుగా మారాయి.

రాష్ట్రంలో వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల అన్ని రకాల పంటలకు అవకాశాలు ఉన్నప్పటికీ, వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర అవసరాలను గుర్తించకపోవడంతో ఉత్పత్తులు ఇతర దేశాల నుంచి పెద్ద ఎత్తున దిగుమతి చేసుకున్నాము. దిగుమతుల రైతులకే కాకుండా, వినియోగదారులు పైన ఆర్థిక భారం పెద్ద ఎత్తున పడుతున్నది. పంటలుకు రాష్ట్రంలో వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల అన్ని రకాల పంటలు పండడానికి వాతావరణం అనుకూలంగా ఉన్నది. అయినప్పటికీ వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర అవసరాలను గుర్తించకపోవడం వల్ల కూరగాయలు, ఆకుకూరలు, కొత్తిమీర, పండ్లు, ఉల్లి, పప్పులు, నూనెలు, సుగంధ ద్రవ్యాలు, ఉప ఉత్పత్తులు, ముతక ధాన్యాలు పెద్ద ఎత్తున విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. దిగుమతుల వల్ల రైతులే కాక వినియోగదారుల పైన భారం పడుతున్నది. దిగుమతులు చేసుకునే పంటలను పండించుకోవటానికి వీలున్నప్పటికీ ప్రణాళిక లేకపోవడం వల్ల దిగుమతులు జరుపుకుంటున్నాము. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులకు రైతులతో ఎలాంటి సంబంధాలు లేనట్లుగా అర్థమవుతున్నది. వ్యవసాయ శాఖ అధికారుల నుంచి రైతులకు ఎలాంటి పంటల సలహాలు లభ్యం కావడం లేదు. రైతులకు ఎరువులు క్రిమి సహకార మందులు విత్తనాల వ్యాపారులే శాస్త్రవేత్తలుగా సలహాలు ఇస్తున్నారు. తమ దగ్గర ఉన్న సరుకు అమ్ముకోవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, వ్యవసాయ శాఖ అధికారులు ఏనాడు రైతులతో సమావేశాలు జరపలేదు. కార్పొరేట్ సంస్థల నుంచి విదేశాల వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నవి. విదేశాల నుంచి వచ్చిన విత్తనాలు రాష్ట్ర వాతావరణానికి సరిపోనందున దిగుబడులు తగ్గిపోతున్నవి. నాణ్యతలేని విత్తనాల వల్ల ప్రతి సంవత్సరం 5-6 లక్షల ఎకరాలు పంటలు దెబ్బతింటున్నవి. రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకున్న రైతాంగం తమ బాధల్ని దిగమింగుకొని మళ్లీ ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. తమది రైతు ప్రభుత్వమే అనే చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాల సహకరించాలి. వ్యవసాయ శాఖ చెప్తున్న లెక్కలన్నీ తప్పులే, 20 లక్షల లక్షల క్వింటాలపైగా విత్తనాలు ఉన్నాయి అని చెబుతున్నది. ఇవన్నీ అబద్ధపు లెక్కలే. ఇవన్నీ రైతులకి సీజన్ కంటే ముందే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు అందించాల్సిన అవసరం ఉంది. నిజంగా ప్రభుత్వం దగ్గర ఉంటే ఎందుకు రైతులకు అందలేదు? సమాధానం చెప్పాలి! రైతులు ప్రైవేట్ కంపెనీల కల్తీ, నాసిరకం విత్తనాల మాయలో ఎందుకు పడతారు? వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలి!విత్తనోత్పత్తి రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు విత్తన చట్టం లేకపోవడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. సాగు విస్తరణ లక్ష్యాల్ని ప్రైవేటు రంగం తమకు అనుకూలంగా మార్చుకుంటుంది. రైతులను మోసం చేస్తుంది. కొనుగోలు చేసే రైతులకు కొన్ని చోట్ల రసీదులు ఇవ్వట్లేదు. విత్తనం





నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంట ఏసిన తర్వాత, నష్టపోయినాక, విత్తనలోపాలు బయటకు వస్తున్నయి. అయినా రైతును మోసం చేసిన సంస్థల పైన చర్యలు లేవు. వాళ్ళ దగ్గర ఉండే చిన్న చిన్న గుమస్తాల పైన. ప్రైవేట్ వ్యాపారుల పైన పైన కేసులు పెడతారు. రైతులకు నష్టపరిహారాలు ఆ కంపెనీల నుంచి ఇంతవరకు ఇచ్చిన ఘటన లు లేవు.. వాస్తవానికి ఖరీఫ్ సాగు విత్తనాలు ఎరువులుతో పాటు వ్యవసాయ పరికరాలు పురుగు మందులు తో... పాటు అవి కౌలు రైతులతో సహా, పేద మధ్య తరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో, సకాలంలో ప్రభుత్వమే అన్ని పంటల విత్తనాలు ఇవ్వాలి. మన రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్లో 20 లక్షల క్వింటాళ్లు విత్తనాలు కావాలి. కానీ మన వ్యవసాయ అధికారులు లెక్కలేసి చెబుతున్నారు. వీళ్ళు చెప్పేది వాస్తవమైతే రైతులు అమాయకంగా కల్తీ విత్తనాల వైపు ఎందుకు పోతారు?? వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలి! రైతులకు తీవ్రమైన నష్టాలు జరుగుతుంటే, , విత్తన లోటుని ఆసరాగా చేసుకుని వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. కల్తీ విత్తనాల పైన ఒక శాస్త్రవేత్త చెప్పాడు విత్తనాల పైన ప్రైవేటు కార్పొరేట్ బహుళ జాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్ వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారిందని. పూర్వంలో ఒక శాస్త్రవేత్త భారత మాగాణిలో సామ్రాజ్యవాదుల విత్తనాలు రైతులను దెబ్బతీస్తాయని చెప్పాడు.మనవాళ్లేమోనాణ్యమైన విత్తనాలు తయారుచేసి చైనా. రష్యా. అమెరికా దేశాలకు ఎగుమతులు చేస్తున్నట్లు విన్నాను. ఇది చాలా ఆశ్చర్యంగా ఉంది!అందువల్ల రైతాంగానికి జరుగుతున్న నష్టాలే కాకుండా, వినియోగదారులకి కావాల్సిన ఉత్పత్తులను తయారుచేసి అందించడానికి, వ్యవసాయ శాఖ ఇప్పటికైనా నాణ్యమైన విత్తనాల్ని రైతులకి అందించాలి. దిగుమతులు అవసరం లేకుండా రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాల్ని తయారుచేసి అందించాలి. నాణ్యమైన విత్తనాలతో పాటు మౌలిక వసతులు కల్పించాలి.మండల స్థాయిలలో, గ్రామస్థాయిలలో, వ్యవసాయ శాఖ అధికారులు మైకుల ద్వారా మంచి విత్తనాలు గురించి ప్రచారం చేసి రైతులకు విత్తనాల పైన, ఎరువుల పైన, అవగాహన కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని ఆమోదించాలి. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు సరిపడ గోదాములను నిర్మించాలి. మార్కెట్ వ్యవస్థను మెరుగుపరచాలి అంతేగాని ప్రకటనల ద్వారానా వ్యవసాయ రంగం అభివృద్ధి కాదు అనేది గుర్తుపెట్టుకోవాలి.

# ఈ దేశ మూల వాసులం మనమే

## -బి బామ్ సేఫ్ సి ఈ సి సభ్యులు నల్లా శ్రీధర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రస్తుతం ఓ బి సి లు , ఎస్సీలు ,ఎస్టీలు గానే కాకుండా మతం మార్చుకున్న ముస్లిం మైనార్టీలు సైతం ఈ దేశ మూల వాసులు , డిఎన్ఏ టెస్ట్ ద్వారా శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవమైన విషయం మనమే ఈ దేశం మూల నివాసులం అని బామ్ సేఫ్ కేంద్ర కమిటీ ( సి ఈ సి ) సభ్యులు నల్లా శ్రీధర్ స్పష్టం చేశారు. మహత్తరమైన సాంఘిక జీవనం , అద్భుతమైన నాగరికత తో విలసిల్లిన హరప్పా నిర్మాణ కర్తలం, భూమిపుత్రులం , ద్రావిడ జాతి వారం కూడా మనమే అలాంటి మనం సంఖ్యాకారీత్యా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ బానిసలుగా , బాధితులుగా ఉండటం విద్య నుండి దూరం కావటం ఒక ముఖ్య కారణం అని చెప్పారు. ఆదివారం ఖమ్మం నగరంలోని టిటిడిసి సమావేశ మందిరంలో ఒక్కరోజు బామ్ సేఫ్ కేడర్ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇతర దేశాల నుండి వలస వచ్చిన ఆర్యులు మన జీవన విధానాన్ని మన నాగరికతను ధ్వంసం చేసి , మళ్లీ మనం యుద్ధం చేయకుండా కుల వ్యవస్థను , మనుధర్మాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. చరిత్ర ను చదవటంతో పాటు అవగాహన చేసుకోవాలి , దానితోపాటు మన బానిసత్వాన్ని , మన వెనుకబాటు తనాన్ని వదిలించుకో దలుచుకున్న ప్రతి ఒక్కరూ గణతంత్ర వ్యవస్థనుండి రాజ్యాల వ్యవస్థ వరకు కొనసాగిన చరిత్రను , ఆర్యుల కుట్రను అవగతం చేసుకోవటం ఎంతో అవసరమన్నారు. వీటన్నిటితో పాటు సమాంతరంగా బామ్ సేఫ్



ఆలోచన విధానం గ్రహించాలని , మరో సామాజిక ఉద్యమానికి బాటలు వెయ్యాలని పిలుపునిచ్చారు.రాజీ పడే జాతి అంతమవుతుందని , సమస్యల పరిష్కారానికి యుద్ధం చేసే జాతి తన మనుగడతోపాటు చరిత్రను లికిస్తుందన్నారు. బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విజయ కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల మానికం వంటి మహా జనపదాలు మాతృ స్వామిక తత్వంతో నిజమైన వసుదైక కుటుంబం వలే జీవిస్తుంటే స్త్రీలకు ఎలాంటి విలువలు లేని మనుధర్మ శాస్త్రాన్ని , కులాన్ని మన మీద రుద్దిన విదేశీ ఆర్యులు మూల నివాసులమైన మనలను రాజ్యాధికారానికి దూరం చేశారని , బానిసలుగా పడి , జీవించే విధంగా మనలను మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు క్యాన్సర్, ఎయిడ్స్ , కరోనా కంటే ప్రమాదకరం మనువాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పాలకులుగా ఉన్న మనం నేడు పాలితులుగా దేనికి ఉన్నాము అనేది తెలుసుకోవాలంటే ముందుగా






మనం చరిత్రను చదువుకోవాలని , చదువుకోవటమే కాకుండా క్షుణ్ణంగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత సామాజిక ఉద్యమ కారుల చిత్రపటాలకు పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి సహకారంతో జరిగిన కార్యక్రమంలో బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా పెద్దన్న , సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా , నాయకులు ప్రమీల, త్రివేణి ,భవాని ,సరోజని ,లక్ష్మి ,లలిత, కల్పన ,స్వాతి, మేఘన, కృష్ణవేణి , బహుజన జేఏసీ నాయకులు బానోతు బద్రు నాయక్ , నాయకులు మీగడ రామారావు , రవి , సోమ్లా , సైదులు నాయక్ , వీరన్న , మురళి ,శ్రీనివాస్ ,నాగరాజు , మాతృ నాయక్ , సంజీవరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.